అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా పంజాబ్‌లో అపూర్వ ఐక్య రైతుపోరాటం

భేదభావం లేకుండా రైతు ఉద్యమానికి అన్నిపార్టీల, వర్గాల సహకారం

"అభివృద్ధి పన్ను" పేరుతో ధరింపరాని అన్యాయమైన పన్నులను పంజాబు ప్రభుత్వం విధించింది దీనికి వ్యతిరేకంగా పంజాబు రైతులు వీరోచిత విప్లవపోరాటం సాగించి రాష్ట్రరైతాంగ ఉద్యమ చరిత్రలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు

భూస్వామ్య, సామ్రాజ్య వాద వ్యతిరేక పోరాటాలలో పంజాబు రైతులు ఉజ్వల సంప్రదాయాలను నెలకొల్పారు. గదర్ వీరులు, బాబర్ అకాలీలు, భగత్ సింగ్ అతని సహచరులు మొదలైన వీరుల సంప్రదాయం వున్నది పంజాబు రైతులకు ఎంతో క్రూర నిర్బంధవిధానం కొనసాగినా, రైతులు విప్లవఉద్యమాన్ని నిర్వహించారు పంజాబులో ఇలాంటి విప్లవ ఉద్యమం ఇదివర కెన్నడూ లేదనేది ఎవరూ కాదనలేని విషయం.

1959 ఫిబ్రవరి 2 నుండి మార్చి 22 వరకు 48 రోజులు జరిగిన ఈ ఉజ్వల పోరాటం, రైతాంగం ధోరణిని తెలియజేసే సూచన. కార్యాచరణలో రైతుల బలగాన్ని, గ్రామ బలగాన్ని యెలా పెంపొల్పవచ్చునో రైతుల కోర్కెలు న్యాయమైనవైన పక్షాన ఇతర ప్రజానీకం మద్దతునివారు ఎలా సంపాదించగలరో, ఈ పోరాట అనుభవంవల్ల స్పష్టమైంది ప్రభుత్వపు అభివృద్ధి నిరోధక విధానాలను వెనక్కి త్రుళ్లించడానికి జరిపిన పోరాటంలో రైతుఉద్యమ పాత్ర ప్రాముఖ్యతను ఈ పోరాటం జ్ఞాపకం చేస్తుంది

ప్రదర్శనలు, ప్రభాతఫేరీలు సత్యాగ్రహుల ఊరేగింపులు, న్యాయవిరుద్ధమైన జరిమానాలను వసూలుకాకుండా ప్రతిఘటన, మొదలైన వాటిలో లక్షలాది రైతులుపాల్గొన్నారు 18 వేలమంది సత్యాగ్రహం చేశారు. 10 వేల మంది అరెస్టయారు. మూడువేల మంది లాఠీచార్జికి గురి అయారు పోలీసుల కాల్పులఫలితంగా 8 మంది చనిపోయారు ఇందులో ముగ్గురు స్త్రీలుకూడా ఉన్నారు పోలీసుల దెబ్బలతూలంగా చాలమంది గాయపడి జైళ్ళలో మరణించారు. అయినా రైతులు వెనుతీయలేదు ఉద్యమవేగం, స్థానాలా రోజు రోజూ ఎక్కువగతూ వచ్చాయి ఉద్యమం విరమించేటానికి 350 మంది రాష్ట్ర రాజధానికి సత్యాగ్రహం చేయడానికి వచ్చారు, ఇంకా వందలాది సత్యాగ్రహులు వివిధజిల్లా ముఖ్య పట్టణాలకు వచ్చారు

ఈ ఉద్యమం అపూర్వమైనది. వ్యవసాయ కార్మికులతోసహా రైతాంగంలోని అన్ని తరగతుల ప్రజలలోను గూడుకట్టుకొనిన్న అసంతృప్తికి ఈ ఉద్యమం ప్రతిబింబం. పెరుగుతూన్న వ్యవసాయ సంక్షోభ ప్రభావం రైతులపై పడిన ఫలితంగా తలెత్తినదే ఈ ఉద్యమం. ఈ ఉద్యమం అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా ఉద్దేశింపబడినా, ప్రభుత్వం అవలంబించిన అభివృద్ధి నిరోధక విధానాలవల్ల పడిన భారాలను ఎదుర్కొనే పోరాటంగా రూపొందింది ప్రభుత్వ విధానాల మూలంగా రైతులు ఎన్ని కష్టాలకు లోనయిందీ కొన్ని ఉదాహరణలిస్తాను

మన దేశ స్వాతంత్ర్యం లభించిన తర్వాత పన్నుల భారం హెచ్చింది. విధిజనకు పూర్వం తల ఒకటికి 8 నుండి 10 రూపాయల వరకు ఉండే పన్ను 35 రూపాయల దాకా పెరిగింది. ఋణ భారం పెరిగింది గ్రామీణ ఋణ పరిశీలన సంఘం మొత్తం దేశం విషయంలో చెప్పిన విషయాలు పంజాబు కూడా వర్తించుతాయి

మజాదు జాల్లేంద్లు క్రితం పెర్పూలో సాగించిన విచారణవల్ల తేలిందేమంటే, 100 కి 85 మంది రైతులు, వ్యవసాయకూలీలు అప్పులలో మునిగి వున్నారు. వ్యవసాయ కూలీలలో పెద్ద పెట్టున నిరుద్యోగం ప్రబలింది. గత ఆరేడేండ్లలో లక్షలాది రైతులు భూముల నుండి తరిమివేయబడ్డారు. పంజాబు రైతుల దురవస్థను మరింత పెంపొందించే విషయం నీటిముంపు ప్రభుత్వలెక్కల ప్రకారమే 32 లక్షల ఎకరాలు నీటిముంపుకు గురిఅవుతున్నాయి. అంటే భాక్రాప్రాజెక్టు వల్ల సాగుఅయ్యేభూమికి సమానమైన భూమి నీటిమునకకు పూర్తిగా గురి అవుతూంది పోతే 25 నుండి 60 లక్షల ఎకరాలదాకా కొంతభాగం మునిగిపోతాయి. నీటిమట్టం 5 నుండి 10 అడుగులదాకా కూడా పెరుగుతుంది ఇక మార్కెట్ దాయలు చేసే దుష్ట లక్ష, దోపిడీకి ఇతర ప్రదేశాలలోవలెనే పంజాబ్‌లో కూడా రైతులు గురి అవుతున్నారు గత సంవత్సరం మణుకు 12 రూపాయల చొప్పున గోధుమ పంటను రైతులు అమ్ముకున్నారు. కాని ఆరు నెలల తర్వాత అదే గోధుమను వ్యవసాయకూలీలు, మధ్యతరగతి రైతులు, బీదరైతులు కొనవలసివచ్చినప్పుడు క్వింటాలుకు 25 రూపాయలపరిజాబురాష్ట్రం కిసాన్ సభ ఆవలించింది. ప్రాజెక్టు, లాభకరంగా దానే ప్రభుత్వ వైఖరిని అది సవాలు చేసింది. వ్యవసాయ ఉత్పత్తి పెంపుదలకు చాలా అవసరమైన ఇర్రిగేషన్ ప్రాజెక్టులపైన కారపొండ్ పన్ను తీసుకొనే కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించింది.

ప్రభుత్వ అంచనాల ప్రకారం భాక్రా పథకంవల్ల వచ్చే ఆదాయం క్రింది విధంగా ఉంటుంది.

	రూపాయలు
సాలీనా ఎకరానికి సగటున రు. 6 చొప్పున వసూలుచేసే నీటితీరువా	1 కోటి 84 లక్షలు
సాలీనా ఎకరానికి సగటున రు. 8 చొప్పున వసూలుచేసే నీటిపారకర్యం (వాటర్ ఎడ్వాంటేజ్) పన్ను	90 లక్షలు
మొత్తం	2 కోట్ల 74 లక్షలు
మొత్తం నిర్వహణకు ఖర్చు	84 లక్షలు
నికరాదాయం	1 కోటి 90 లక్షలు

ఈ ఆదాయం ప్రభుత్వ అంచనా ప్రకారం 54 కోట్ల పెట్టుబడికి మాత్రమే ఉపయోగిస్తుంది. ప్రభుత్వఅంకెలు సరియైనవని తనచినా ఇది సరియైనదికాదని కిసాన్ సభ వాదం. స్థానికపన్నుల పెంపుదలలకు, భూమి శిస్తుపై సర్‌చార్జీలకు బ్రిడ్జీలపైన టోల్ టాక్సు ఇవన్నీ ఖర్చులద్వారా వచ్చే 70 లక్షల రూపాయలను ఇందులో చేర్చలేదు.

నీటిమొత్తం 70 లక్షల రూపాయలుంటుంది. ఈ 70 లక్షల రూపాయలు కూడా ఆదాయంలో కలిపితే, మరో 20 కోట్ల రూపాయలు పెట్టుబడికి ఉపయోగించవచ్చు. విద్యుచ్ఛక్తి, ఇర్రిగేషన్ లభ్య భక్తు కేటాయింపు ప్రభుత్వం పాక్షికంగానే చేసిందని రైతుల ప్రయోజనాలను పదులుకోలేదు

(మిగతా 4వ పేజీలో)

అభివృద్ధిపన్ను : రైతు సంఘాల వ్యతిరేకతకు కారణాలు

భాక్రా-నంగల్ ప్రాజెక్టు ఖర్చులను భరించేందుకై పంజాబురాష్ట్రప్రభుత్వం 170 కోట్ల రూపాయలు అప్పు చేయకలసివచ్చింది అభివృద్ధి పన్ను, ఎకరానికిఎంతచొప్పున పన్ను వేయాలో నిర్ణయించే చట్టమూ, 1953 లో పాసయింది భాక్రానంగల్ ప్రాజెక్టు లోని పెంటనే లాభకరంగాని భాగం ఖర్చులను భరించడానికి అసలే పెరిగిన భూమిఖరీదులో 100కి 50 పాళ్ళభాగా అభివృద్ధిపన్నులద్వారా వసూలు చేయడానికి రాష్ట్రప్రభుత్వానికి అధికారమిచ్చింది ఈ చట్టం.

ప్రాజెక్టు బహుళార్థక సాధకమైనా అందులోని విద్యుచ్ఛక్తి ప్రభుత్వ అంచనాల ప్రకారమే లాభకరమైనదైనా, మొత్తం ఖర్చును ప్రభుత్వమే విభజించి ఇర్రిగేషన్‌కు 114 కోట్ల రూపాయలు అని లెక్క చెప్పింది. కాని వాస్తవంగా డబ్బు ఈ క్రింది విధంగా ఖర్చు పెట్టబడింది.

	రూపాయలలో
భాక్రాడామ్	65 కోట్ల 90 లక్షలు
నంగల్ డామ్	8 కోట్ల 90 లక్షలు
నంగల్ హైడెల్ ఛానల్	11 కోట్ల 80 లక్షలు
మొత్తం	81 కోట్ల 60 లక్షలు
భాక్రా విద్యుత్ కర్మాగారం	9 కోట్ల 30 లక్షలు
గంగూవాల్, కోట్లా పవర్ హౌస్‌లు	15 కోట్ల 10 లక్షలు
ట్రాన్స్ మిషన్ లైన్లు	2కోట్ల
మొత్తం	46 కోట్ల 90 లక్షలు
రూపార్ హెడ్‌వర్క్స్ రీమోడలింగ్‌కు	1 కోటి 80 లక్షలు
సర్‌హింద్ కెనాల్ రీమోడలింగ్‌కు	4 కోట్లు
భాక్రా కెనాల్స్	35 కోట్ల 40 లక్షలు
ఓస్ట్ - దోబ్ కెనాల్	4 కోట్ల 40 లక్షలు
మొత్తం	45 కోట్ల 10 లక్షలు

నంగల్ డామ్, నంగల్ హైడెల్ చానెల్, ఈ రెండూ గంగూవాల్, కోట్లా పవర్ హౌస్‌ల నుండి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికే ఏర్పడ్డాయి అంతర్జాతీయ సూత్రాల ప్రకారం భాక్రా డామ్ ఖర్చులను ఇర్రిగేషన్, విద్యుచ్ఛక్తులకు సమానంగా విభజించినట్లయితే ఇర్రిగేషన్‌కు 78 కోట్లరూపాయలుమాత్రమే అవుతుంది. కాని దీనికి బదులుగా 114 కోట్లు వసూలుచేయాలని నిర్ణయించబడింది. ఇందులో రు 22½ కోట్లు రాజస్థాన్ నుండి, 91½ కోట్లు పంజాబ్‌నుండి వసూలు చేయ నిశ్చయింపబడింది. పంజాబు రుణానికి 100 కి 4½ చొప్పున కాంపౌండ్‌వడ్డీ 1960-61 నాటికి 81½ కోట్లు అవుతుంది మొత్తం 128 కోట్లు పంజాబు ఆశాటికి చెల్లించవలసి వుంటుంది

ఇదంతా మొదటి నిర్ణయం ప్రకారం వ్యవసాయానికి అనువైన భూమిగా నిర్ణయింపబడిన భూమినుండి వసూలు చేయాలి. 1958 సెప్టెంబర్ 22 న రాష్ట్ర వ్యాపకంగా దీనికి అనుమతి ప్రదర్శనాలు జరిగాక, విద్యుచ్ఛక్తి భాగం నుండి మరో 16 కోట్లు రాబట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది ఆ విధంగా వ్యవసాయ భూములనుండి వసూలుచేసే మొత్తం 104 కోట్ల 85 లక్షలకు తగ్గింది ఎకరానికి రు 85 ల నుండి రు 225 ల వరకు సాగునుబట్టి వసూలు చేయబడుతుంది ఇంత పెద్ద మొత్తం తమనుండి వసూలు చేస్తారని విన్నవారే రైతులంతా, వారే రాజకీయ పక్షానికి చెందినా, అందోళన చెందారు.

కేంద్ర ప్రభుత్వ రుణంతో తమ కేలాంటి సంబంధం లేదనే వైఖరిని పంజాబురాష్ట్ర కిసాన్ సభ ఆవలించింది. కిసాన్ సభ లేవనెత్తిన పాయింట్లకు ప్రభుత్వం ఇంతవరకు సమాధానం చెప్పలేకపోయిందంటే, కిసాన్ సభ వాదం ఎంత పటిష్టమైనదో గుర్తించవలసి.

పోరాటంతప్ప గత్యంతరం లేకపోయింది

కిసాన్‌సభ కోర్కెల విషయమై ఆలోచించకుండా, రైతులు లేవనెత్తిన ఆక్షేపణలకు సమాధానం చెప్పకే అభివృద్ధి పన్ను వసూళ్ళకు ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జనవరి 8 వ తేదీన ప్రకటించింది. పత్రికలద్వారా, మహజర్ల ద్వారా, ప్రదర్శనల ద్వారా కిసాన్ సభ తమ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియచేసింది, ఈ సమస్యను తట్టించదలచిన ఆతర్కికతను తెలియచేసింది. కాని ప్రభుత్వం అందుకు తిరస్కరించినందున ఫిబ్రవరి 2 వ తేదీన పంజాబ్‌రాష్ట్ర కిసాన్‌సభ సత్యాగ్రహం ప్రారంభించింది.

ఈ కోర్కెలు న్యాయమైనవీ, అందరికీ వర్తించేవీ అయినందున, రైతులు సంయుక్త పోరాటంద్వారా ఒత్తిడితెస్తేతప్ప ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలకు అంగీకరించదని తమ అనుభవంద్వారా రైతులు తెలుసుకొన్నందువలనా, ఈ పోరాటానికి రైతాంగంలోని అన్ని తరగతులవారు పూర్తి మద్దతు నిచ్చారు రాయితారాలు, మీటింగులు, ఊరేగింపులు, ప్రదర్శనలు ఈ పద్ధతులన్నీ నిరుపయోగమయిన తర్వాత వారికి పోరాటం పాల్గొనడం తప్ప మరో మార్గం లేక పోయింది.

ప్రభుత్వ ముఖ్య విధానాన్నే తాము ఎదిరించవలసి వస్తున్నదని, అందుచే చలనచిత్రకళకు సహకారం అరిపి బహుమతులిచ్చి గౌరవించింది. ఈ ఉత్సవానికి భారతదేశం నలుమూలలనుండి సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, నటులు వచ్చారు. కేంద్ర ప్రభుత్వ మంత్రులు అధికారులు, అధికారులు, విదేశ రాయబారులు మన్నగువారు కూడా హాజరయ్యారు. ఈసారి ఉత్తమచిత్రాలకిచ్చే బహుమతులతోపాటు అందులో నటించిన నటులకుకూడా బహుమతులు యివ్వబడినాయి.

వీరభాస్కరుడు

వరలక్ష్మి పిక్చర్సువారు నిర్మించిన ఈ జానపదచిత్రం ప్రస్తుతం ఆంధ్ర దేశంలో నడుస్తున్నది

మాళవరాజు సోదరుడు విక్రమసేనుడు, రాజ్యకాంక్షతో అన్నను కథించి, వదినను, అన్నకుమారుని అడవుల పాజేసి, మంత్రి గుణనిధిని బంధిస్తాడు ఈ దుష్కృత్యంలో అతని భావ సింహపురిరాజు తోడ్పడతాడు

అడవుల పాలైన రాణి కుమారుని రహస్యంగా పెంచుతోంది. ఈ వీరభాస్కరుడు, యోగివేషం ధరించిన గుణనిధి సాయంతోను, సింహపురి రాజకుమారి ప్రేమ బలంతోను, అన్ని చిక్కులను అధిగమించి తిరిగి తన రాజ్యం సంపాదించుకుంటాడు ఇదీ కథ

కాంకుమారి, ఆమె సంగీత గురువు - ఉభయులు వీణపై పాడినపాట, తిరిగి పాడిన పాటలు బాగున్నవి ఇందులో యస్. వరలక్ష్మి, లేంగి, కన్నాంబ, మిక్కిలినేని, క. వి. యస్. కర్మ ప్రభృతులు నటించారు.

దర్శకులు శ్రీ కడారు వెంకటేశ్వరరావు మాటలు పాటలు సముద్రాల జూనియర్

చిత్ర సమీక్ష

ఇల్లరికం

ఇల్లరికం - పద్ధతిలో కల ఇబ్బందులు, భార్యకు ప్రేమ, భర్తకు ఓర్పు ఉంటే ఆ ఇబ్బందులను అధిగమించగల అవకాశాలు - ఈ సాంఘికసమస్య కథాకథనవస్తువుగా ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు వారు చక్కని హాస్య ప్రధానమైన, జనరంజకమైన సాంఘిక చిత్రాన్ని తయారు చేశారు

జమీందారు కూతురు రాధ, గహధ్యాయి ఐన కేణును ప్రేమించి వివాహం చేసుకుంటుంది తాను కేవలవాడైనా, ఇల్లరికంలో ఉండవలసి వస్తుందని తెలిసినా, రాధమీదగల ప్రేమతో కేణు అందుకు అంగీకరిస్తాడు జమీందారు సంతోషిస్తాడు కాని అత్త సుందరమ్మకు ఈసంబంధం గిట్టదు.

పెళ్ళి ఐన మర్నాటి నుంచి, జమీందారుగారి ఆస్తి మేనేజరు సుందరమ్మకు వేలువిడిచిన సోదరుడూ ఐన గోవిందయ్య, సుందరమ్మ ప్రోత్సాహంతో ఐన తమ్ముడైన రౌడీ రేమగిరి సహాయంతో, కేణును అనేక అవమానాలు పొజ్జేస్తాడు కాని కేణు మంచితనాన్ని గుర్తించి మామగారు, ఈ ఆటంకాలన్నిటినీ త్రోసివేసి, తన అల్లుడిని ఆస్తికంతా మేనేజరు చేస్తాడు

అనుకోకుండా కేణు చనిపోయిందని భావించబడే తన చెల్లెలు దుర్గను కలుసుకుంటాడు వీరిద్దరు అన్నాచెల్లెళ్ళని తెలుసుకోలేక రాధ అనుమానపడుతుంది. ఈ అనుమానానికి గోవిందయ్య ఆజ్యం పోస్తాడు రాధ కేణును అవమానించి తండ్రినిబలవంతం చేసిఆస్తినంతా తన పేర వ్రాయించుకుంటుంది. కేణు ఇంట్లోనుంచి వెళ్ళిపోతాడు

కేణు వెళ్ళిపోయినమీదట గోవిందయ్య మోసాలు, కొత్త మేనేజరు దుష్కృత్యాలు మితిమీరుతాయి కేణు కృషికలన పేర నిజస్వరూపం బైటపడి, అనుమానాలు నివృత్తిఅయ్యి, తిరిగి రాధ కేణులు సుఖంగా జీవిస్తారు

ఈ ప్రధాన కథకు ఉపాంగంగా ధర్మయ్య, అతని అల్లుడు బ్రహ్మానందం (రమణారెడ్డి, రేలంగి) మామా అల్లుళ్ళ ప్రహసనంకూడా ఒకటి ఉంది

కథ మొదటినుండి చివరవరకు చాలా ఆహ్లాదకరంగా, వినోదంగానూ ఉన్నది ప్రధాన పాత్రధారులైన నాగేశ్వరరావు, జమున, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి తదితరులు సమర్థవంతంగా నటించారు

మాటలు, పాటలు యీ చిత్రంలో ప్రత్యేకించిచెప్పుకోతగ్గవిగావున్నాయి, కథా గమనాన్ని ముందుగా సూచించే ధ్వనితో సంభాషణలు నడిచాయి.

ఇల్లరికంలోని కష్టసుఖాలను వ్యంగ్యంగా పరామర్శించే శ్రీ కొసరాజువాటు, ఆరుద్ర, శ్రీశ్రీలు వ్రాసిన తదితర పాటలు చక్కని సాహిత్యంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. సంగీతం ఇంపుగావుంది. ఫోటోగ్రాఫీ కూడా బాగుంది.

చిత్ర నిర్మాత శ్రీ ఏ. వి. సుబ్బారావు. దర్శకత్వం శ్రీ జాతిశేనిప్రకాశరావు సంగీతం శ్రీ జాతిశేని చలపతిరావు నవయుగవారు ఈ చిత్రాన్ని ఆంధ్ర ప్రాంతంలో విడుదల చేశారు.

సినిమా

హిందీ సువర్ణసుందరి రజతోత్సవం

అంజలీ పిక్చర్సువారి హిందీ సువర్ణసుందరి సాగర్ లో నర్సింగ్ టాకీస్‌లో 25 వారాలు నడిచింది

ఫిలిమ్ వాణిజ్యమండలికి శ్రీ నాగిరెడ్డి ఎన్నిక

దక్షిణభారత ఫిలిమ్ వాణిజ్యమండలికి శ్రీ బి. నాగిరెడ్డి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు,

కలకత్తా స్టూడియోలలో అధ్వాన్న పరిస్థితులు

కలకత్తా స్టూడియోలలో పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదని, అక్కడ పనిచేసేవారి స్థితిగతులను బాగుపరచాలని, కార్మిక చట్టాలను అమలుజరుపుటకు అధికారులపరచాలని ఆలిండియా టెక్నీషియన్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కసంశెట్టి కర్ణి ఒక విజ్ఞప్తి చేశారు. సినిమా పని వారలకు కూడా ప్రావిడెంటుఫండ్ పథకాన్ని వర్తింప చేయాలని కోరారు.

హిందీ ఫిలిమ్‌లో నాగార్జునకొండ దృశ్యాలు

శక్తి ఫిలిమ్సువారు "ఇన్‌సాఫ్ జాగ్ ఉఠా" అనే చిత్రంలో నాగార్జునకొండను ఔట్‌డోర్ దృశ్యాలకు వినియోగించారు.

స్వస్తిశ్రీ వారి రేచుక్క పగటిచుక్క

స్వస్తిశ్రీ వారి జానపదచిత్రం రేచుక్క పగటిచుక్క యీ నెల 14 వ తేదీన ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల చేయుటకు డిస్ట్రిబ్యూటర్సు అయిన విజయా పిక్చర్సువారు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో యస్. టి. రామారావు, జానకి, రంగారావు, కన్నాంబ, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు, నాగయ్య మొదలగు ప్రముఖ తారాగణం నటించారు. డైరెక్షన్ కె. రామేశ్వరరావు, కెమెరా ఎం. ఎ. రహమాన్, విజయా, వాహిని స్టూడియోస్‌లో నిర్మించబడింది.

విశ్వరూపావారి 'కూతురు కాపురం'

విశ్వరూపావారి సాంఘిక చిత్రం 'కూతురు కాపురం' ఈ నెలలో విడుదల అవుతుందనిడిస్ట్రిబ్యూటర్లయిన ప్రభాత్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారి ద్వారా తెలియచున్నది. ఇందులో జగ్గయ్య, జమున, రాజసులోచన, అమరనాథ్, కుటుంబరావు, రమణారెడ్డి మొదలగు నటీనటులు పాల్గొన్నారు నిర్మాత శేషగిరిరావుగారు. దర్శకత్వం శోభనరావుగారు.

వెళ్ళినాటి ప్రమాణాలు చిత్రానికి రజత పతకం

ఏప్రిల్ 28 వ తేదీన న్యూఢిల్లీలో విజ్ఞానభవన్‌లో కేంద్ర ప్రభుత్వం చలనచిత్రకళకు సత్కారం అరిపి బహుమతులిచ్చి గౌరవించింది. ఈ ఉత్సవానికి భారతదేశం నలుమూలలనుండి సినిమా పరిశ్రమకు చెందిన ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, నటులు వచ్చారు. కేంద్ర ప్రభుత్వ మంత్రులు అధికారులు, అధికారులు, విదేశ రాయబారులు మన్నగువారు కూడా హాజరయ్యారు. ఈసారి ఉత్తమచిత్రాలకిచ్చే బహుమతులతోపాటు అందులో నటించిన నటులకుకూడా బహుమతులు యివ్వబడినాయి.

ఈ ఉత్సవాలలో ఒయంతి ప్రొడక్షన్సువారి వెళ్ళినాటి ప్రమాణాలు రాష్ట్రానికి రజత పతకం, అందులో నటించిన జమున, నాగేశ్వరరావులకు రెండో రజత పతకం బహూకరించబడినాయి.

వినోదలహరి

కథానిక

విభిన్న దృక్పథాలు

"ముంజులూరు"

స్నేహజంగా పోస్టాఫీసుకుండి టపా తీసుకొచ్చి ఆఫీసులో యిచ్చింతర్వాత భోజనానికి వెళ్ళి పండ్రెండున్నర, ఒంటిగంటల్లా వచ్చే రంగయ్య ఆనాడు ఇంటికివెళ్ళిన అరగంటకే తిరిగి వచ్చినట్లుగా గమనించాడు గోపాలం.

"ఇంకా నువ్వింటికి వెళ్ళలేదా?" రంగయ్యను ప్రశ్నించాడు గోపాలం. అదైనా ఆనాడు కొంచెం తీర్థిగా వుండటంవల్ల

"వెళ్ళొచ్చారండి!"

"మరి అప్పుడే భోంచేశావా?"

అడిగిన వెంటనే సమాధానం చెప్పలేదు. ఎందుకనో సందేహిస్తూ, కిష్టి పుచ్చుటానికి ప్రయత్నిస్తున్నాడని పసిగట్టాడు గోపాలం

"ఏం రంగయ్యా! ఇవాళ నువ్వు భోంచేసి వచ్చిన సూచనలేమీ కనపించటంలేదు. నిజంగా యింటికెళ్లి వచ్చావా?"

"లేదండి"

"ఏం?"

"బియ్యం లేవండి! ఉన్న కాసిని బియ్యం అన్నం కండి పిల్లలకు పెట్టింది సాయంకాలం ఆఫీసునుండి వచ్చేటప్పుడు బియ్యం తెస్తానని చెప్పి వచ్చాను"

"ఇంట్లో బియ్యంలేక అన్నం తినకుండా వచ్చావన్నమాట!" మళ్ళీ రెట్టించి అడిగాడు గోపాలం.

ఇంతలో ఆఫీసుగారి గదిలో బెల్ మ్రోగడంతో అక్కడనుండి వెళ్లిపోయాడు రంగయ్య.

బంట్రోతుగా రంగయ్యకు వచ్చే జీతమెంతో, ఆ చాలచాలని సంపాదన ఎంతవరకా సంసారానికి సరిపోతుందో కూడా తెలిసినప్పటికినీ, జీతాలిచ్చిన వారంరోజులకే బియ్యంలేక పస్తులుండాల్సిన భర్యే పట్టిందో ఎంతగా ఆలోచించినా అర్థంకాలేదు ఒకవేళ తాగుడు లాంటి దురభ్యాసాలున్నాయా యని అనుమానించాడు

"రంగయ్య రోజూ అన్నం తింటున్నాడో, పస్తులుంటున్నాడో ఎరిక్కావాలి? రోజూ అడుగుతున్నాను గనుకనా ఇవాళ అడగటానికి" అని అనుకుంటూ బల్లపైనున్న ఫైళ్ళు తిరగేశుకున్నాడు. కాని పనిసాగలేదు. ఎంత ప్రయత్నించినా చురుకుతనానికి బదులుగా మందకొడితనం పుట్టుకు రాసాగింది ఆలోచనల మూలంగా

"బాబూ! ఏవో కాగితాలు తనకు పంపించాలటగా అనిఅన్నంటుట. అయ్యగారు చెప్పమన్నారు" అని అన్నాడు రంగయ్య ఆఫీసుగారి గదిలోనుండి వస్తూ.

"అది సరేగాని నువ్వు జీతం తీసుకొని వారంకూడా కాలేదుగదా అప్పుడే బియ్యానికి దరిద్రమా?" సందేహ నివృత్తికై మనస్సులో వున్నది అడిగేశాడు గోపాలం

"నా జీవితంలో యీ నెలవంటి దరిద్రపునెల ఎప్పుడూ రాలేదు బాబూ! ఇకముందుకూడా రాకూడదు. అసలంతా నా ఖర్మ కొంచెంగా దగాపడ్డాను అందుకనే వాల్లయిదురోజుల్నుంచి ఒంటిపూటతింటూ, ఈపూట గంజి కూడా లేక పస్తుండాల్సివచ్చింది"

"దగా" అనేసరికే గోపాలం ఆశ్చర్యంతో నోరు తెరిచాడు

"ఉండేది మహాపట్టణంలో - కొంచతీసి జీతం తీసుకున్న రోజునే రంగయ్య జేబు కత్తిరించలేదు గదా!" అనుకున్నాడు.

"నీ జీతంకొట్టేయ్యలేదు గదా" ఆప్రయత్నంగా అడిగాడు

"లేదు బాబూ! అంతపని జరిగినా చేసేదేమీలేదు. ప్రతినెల బియ్యం కొట్లో నెలకు సరిపడే బియ్యం తీసుకొని, జీతం రాగానే ముందుగా ఆ బియ్యపు కొట్టు బాకీ తీర్చేసేవాడిని అదేవిధంగా యీ నెల కూడా క్రిందటి నెల వాడిన బియ్యం తాలూకు డబ్బంతా ఒక్క నయాపైసా కూడా బకాయి లేకుండా ఇచ్చేశాను. బియ్యానికి రెండురోజు లాగి రమ్మన్నాడు 'అలాగే'నని రెండు రోజుల తర్వాత వెళ్ళాను కొట్టు కిష్టేసుంది పిల్లలకు పెట్టి, ఆ పూట భోంచేసి, రాత్రికి పస్తున్నాను. అదే మొదలు ఒంటిపూట భోజనానికి అయిన్నాడు నే వెళ్లేసరికి కొట్టు తెరిచుంది బియ్యం కొలవమని అడిగాను. 'ఈనెల అరువుపెట్టేంలేదు అని అన్నాడా కొట్టతను

"అది విని నాకు నా పైప్రాణాలు పైనే ఎగిరిపోయాయంటే నమ్మండి బాబూ పగం జీతం బియ్యపు బాకీ క్రింద యిచ్చుకున్నాను మిగతా దాంట్లో యింటి అద్దె, పచారీకిరాణం అంతా సరుకులే! వారికి రావల్సిందిడ్బు గాని తాను కాదంటే బాకు ఎన్నివిధాలుగా కష్ట నష్టాలకు లోనవుతారో అన్నదికాదు కావల్సింది. రంగయ్య చెప్పిందంతా కథలా వున్నప్పటికి, యదార్థజీవితంలో రంగయ్యలా బాధపడుతున్న వ్యక్తులు ఎంతమంది లేరు? పాపం! ఈ నెల ఎట్లా గడుస్తుంది" అని అనుకున్నాడు పాపం ధూర్తిగా అతనివైపు చూస్తూ.

"— ఈ నెల ఏం జేద్దామనుకున్నావు?"

"ఏమౌనండి! అదంతా ఆ భగవంతుడిదే భారం అనుకున్నాను."

"పిచ్చివాడా! మానవ ప్రయత్నం లేకుండా భగవదనుగ్రహం నీగ్రిస్తుందన్న వెఱ్ఱి నమ్మకంతో కూర్చుందామనుకోకపోతే మన్న ల్నెవరివైనా అడిగితే ఎవరికి తోచిన సహాయం వాళ్ళు చేసేవారంగా!

"స్టేషన్లన్నవి అందరికీ ఒకటే! పాటి మానవుడు అన్నంలేక బాధపడాల్సొస్తుందంటే గ్రామం చేయటానికి ఎంతటి నిర్దయుడైనా వాదనలేకు"

"మీరు చెప్పింది నిజమే బాబూ! అంతా మీలాంటి సహృదయులైతే ఇంకా కావాల్సిందేముంది. పూర్ణచంద్రరావుగారి పడిగాను. ఈ నెల అనుకోకుండా ఖర్చు లొచ్చి పడ్డాయని, ఆయనే ఎరిదగ్గరైనా అప్పుగా తెచ్చుకోజాలనుకుంటున్నానని చెప్పారు. పోనీ బియ్యం ఇప్పించమని అడిగాను. అవును తెచ్చుకునే అలవాటు లేకపోవడంవల్ల ఏ కొట్టువాడిని ఎరగనని చెప్పారు. మిమ్మల్ని అడుగుదామంటే మీరూ పిల్లలుగలవారు. ఇప్పటికే మీ పదిరూపాయలు రెండు నెలల్నుంచి ఇవ్వలేకపోయాను. మిగిలిన వారినడిగి ప్రయోజనం లేదని వూరుకొన్నాను"అని చెప్పాడు నిరాశతో.

"ఆ పదిరూపాయలూ నీ బిలనుబట్టి యిద్దువుగానిలే తొందరలేదు సాయంకాలం నాతోపాటు రా. నే యెరుగున్న కొట్లో నీ కాత్కవలసిన బియ్యం యిప్పిస్తాను. కొట్టుపడోదువుగాని" అని అంటూ "పూర్ణచంద్రరావుగారు పిలుస్తున్నారు కాళ్ళు" చెప్పి పంపించాడు.

రంగయ్యకు పూర్ణచంద్రరావు చెప్పిన సమాధానం కొంచెం బిబి

(మిగతా 8వ పేజీలో)

ఆరోగ్యమే మహాభాగ్యము

తాము యింత బలహీనతతో బాధపడనేలా! సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, శాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును పొందదలచినచో ఫల, పుష్ప రసములతోను, మూలికా సారములతోను తయారైన "నెర్విటాల్" ఒక సీసాను పాడండి. సీసా ఖరీదు రు. 5-75 లు మాత్రమే. నూటికి నూరుపాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి పొందివున్నది.

ఇండియన్ మెడిసన్ హౌస్,

ఫోన్ 818 విజయవాడ - 2

AIC 208 TE



అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు క్రౌన్ హౌస్ 6, మిషన్ రో, కలకత్తా

బ్రాంచీలు

బొంబాయి, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, నాగపూరు

ఏయ మింబలడీలర్లు . . . . . .

నాగం రాజారావు రాజమండ్రి, ప్రభాత్ ఎలక్ట్రికల్ స్టోర్సు మెయిన్ రోడ్ - తెనాలి

మోడర్న్ ఎలక్ట్రికల్ స్టోర్సు మీసెంటురోడ్ - గవర్నరుప

అక్కా-తమ్ముడూ

త్రినగరు అనగా ఒక వూరు వుంది ఆ వూళ్లో ఒక ముసలి తలిదండ్రులు తమ యిద్దరి బిడ్డలతో నివసిస్తూన్నారు కొంతకాలానికి పాపం ఆ ముసలి తలిదండ్రులు తమ యిద్దరి బిడ్డల్ని వదలి చనిపోయారు

ఆ యిద్దరు బిడ్డలు - మాలతి అనే ఆడపిల్లా, రామూ అనే మగపిల్లవాడు పెరిగి పెద్దవారైనారు మాలతికి 16 సంవత్సరాలు వచ్చాయి, రామూకి పండ్రెండు వత్సరాలు నిండాయి

అక్క మాలతి దినం ఏదో పని పాటలుచేస్తూ తమ్ముడ్ని పోషిస్తూంది ఒకనాడు మాలతి తన తమ్ముణ్ణి వెంట బెట్టుకుని పనిచేసుటకు పక్కగ్రామానికి బయలుదేరింది. వేసవికాలమవటం చేత అప్పటికే ఎండ చాలాఎక్కువగా వుంది.

గ్రామం చేరుకోడానికి మైలు మైళ్ళు నడచివెళ్ళాలి - ఏంచేస్తారు, ఏం జేయగలరు!

దిక్కులేని ఆ అక్క, తమ్ముళ్లిద్దరూ ఎండనక, దూరమనక ఏదైనా ఒకపని దొరక్కపోతుందా అనే ధైర్యంతో అట్లాగే నడచి వెడుతున్నారు కొంతదూరం వెళ్ళాక తమ్ముడు రామూకి చాలా దాహంవేసింది

"అక్కా! అక్కా! నాకు చాలా దాహంవేస్తోంది మంచినీళ్ళు కావాలి" అని బేమూలేనక్కని అడిగాడు

"తమ్ముడూ కొంచం వోపికపట్టు - కొలకిమీదికి వెళ్ళాక నీళ్ళాడాం తీర్చుకుందువుగానిలే, ఇక్కడెక్కడా నీళ్ళే లేవు" అని జాలితో బాధపడుతున్న తమ్ముడికి నచ్చచెప్పింది.

కొంతదూరం వెళ్లాక ఆవు డెక్కతో చేసిన ఒకచిప్పలో కొంచం నీళ్ళు కనిపించాయి రామూకి వెంటనే ఆ నీళ్ళని త్రాగటానికి రాము దాని వద్దకు వెడుతుండగా వాళ్ళ అక్క రామూతో ఆ నీళ్ళు త్రాగవద్దని, త్రాగినవాళ్లు ఆవుమూడగా మారిపోతారని చెప్పింది ఈ మాటలకి రామూ చాలా బాధపడ్డాడు నోరు ఆరిపోతోంది రామూ ఆ ఎండదెబ్బకు ఫరించలేక పోతున్నాడు మాలతి చెప్పిన మాటలను పెడచెవిని పెట్టి త్రాగుదామా అనికూడాఅనుకున్నాడు కాని అక్క పట్టుదల మూలంగా రామూ ఆ నీటిని కూడా త్రాగకుండా కదలి వెళ్ళిపోయాడు

ఎక్కువ కష్టంమీద నడచి వెడుతున్న రామూకి కొంతదూరం నడచి వెళ్లాక ఒక మేక డెక్కతో చేసిన ఒక చిప్పలో నీళ్లు కనపించాయి. ఇంక దాహపు బాధకి ఆగలేక వాళ్ల అక్కతో యీ నీళ్లు త్రాగుతానని చెప్పాడు కాని యీ నీళ్లు త్రాగితే త్రాగిన వాళ్లు మేక పిల్లగా మారిపోతారని చెప్పింది దప్పితో బాధపడుతూన్న రామూకి

"ఎ. యల్. ఆర్."

మాలతి మాట మీద నమ్మకంపోయింది తన అక్క త-తో తమాషాగా ఆడించటానికి ఆ విధంగా అంటోందేమోనని అనుకుని ఆ నీళ్లు త్రాగాడు నీటిని త్రాగీ త్రాగటంతోటే పాపం రామూ కనుపించకుండా అయ్యాడు మైపోయి అక్క, మాలతి, "తమ్ముడూ! రామూ! నువ్వు ఏకయిపోయి జావు నీ అక్కని వదలి ఎక్కడకు వెళ్ళిపోయావు" అని నెత్తీ నోరూ బాదుకుంటూ విచారిస్తూ నేల మీద పడిపోయింది. పాపం రామూ మేకపిల్లగా మారిపోయి విచారిస్తున్న మాలతి ప్రక్కనవచ్చి గంతులువేస్తూ తిరుగుతోంది

ఆ సమయంలో ఒక ధనికవర్తకుడు ఆ మార్గంగుండా గుర్రం మీద వెడుతున్నాడు. తమ్ముడు రామూకు పట్టిన యీ అవస్థకు భోరుమని యేడుస్తున్న మాలతిని చూసి, "నీ విచారానికి కారణమేమి"టని మాలతిని తన గుర్రాన్ని దిగి అడిగాడు మాలతి జరిగిన విషయాన్నంతనీ చెప్పి ఆ మేకపిల్లని చూపి అదే తన తమ్ముడు రామూ అని చెప్పి విచారంతో క్రుంగిపోయింది

వర్తకుడు జరిగిన విషయాన్నంతనీ తెలుసుకొని మాలతిని ఏమీ విచారపడవద్దని, మాలతిని తన్ను వివాహం చేసుకోమని చెప్పి మాలతికి కావలసిన్నిబంగారువస్తువులు, వెండిసామాన్లు, చాలా బట్టలు యిస్తానని చెప్పి మొత్తంమీద మాలతి తనను వివాహం కుంటానని తన అక్కని అడిగాడు రామూ మాలతి తన తమ్ముణ్ణి యీ నీళ్ళుకూడా త్రాగవద్దని, త్రాగినవాళ్లు గుఱ్ఱపు పిల్లగా మారిపోతారని చెప్పింది ఈ మాటలకి రామూ చాలా బాధపడ్డాడు నోరు ఆరిపోతోంది రామూ ఎండదెబ్బకు ఫరించలేక పోతున్నాడు మాలతి చెప్పిన మాటలను పెడచెవిని పెట్టి త్రాగుదామా అనికూడాఅనుకున్నాడు కాని అక్క పట్టుదల మూలంగా రామూ ఆ నీటిని కూడా త్రాగకుండా కదలి వెళ్ళిపోయాడు

ఎక్కువ కష్టంమీద నడచి వెడుతున్న రామూకి కొంతదూరం నడచి వెళ్లాక ఒక మేక డెక్కతో చేసిన ఒక చిప్పలో నీళ్లు కనపించాయి. ఇంక దాహపు బాధకి ఆగలేక వాళ్ల అక్కతో యీ నీళ్లు త్రాగుతానని చెప్పాడు కాని యీ నీళ్లు త్రాగితే త్రాగిన వాళ్లు మేక పిల్లగా మారిపోతారని చెప్పింది దప్పితో బాధపడుతూన్న రామూకి అక్క మాలతి చెప్పిన మాటలు చెవిని పడలేదు రామూ చాలా బాధపడ్డాడు నోరు ఆరిపోతోంది రామూ ఎండదెబ్బకు ఫరించలేక పోతున్నాడు మాలతి చెప్పిన మాటలను పెడచెవిని పెట్టి త్రాగుదామా అనికూడాఅనుకున్నాడు కాని అక్క పట్టుదల మూలంగా రామూ ఆ నీటిని కూడా త్రాగకుండా కదలి వెళ్ళిపోయాడు

ఇట్లావుండగా ఒకరోజున వర్తకుడు ఏదో ఒకపనిమీద పట్నం వెళ్ళాడు ఇంట్లో మాలతి ఒక్కత్తే వుండటం గ్రహించి ఒక మాంత్రికురాలు మాలతి వద్దకువచ్చి ఏవోకొన్ని నమ్మకం కలిగించే మాటలుచెప్పి గ్రామం చివర నున్న నదిలో స్నానం చేస్తే పుణ్యం కలుగుతుని, స్నానం చేసిన వారి కోరికలు ఫలిస్తాయనిచెప్పి మాలతిని నదివద్దకు తీసుకొనివెళ్లింది

మాంత్రికురాలి మాటలు నమ్మిన మాలతి స్నానంచేయటానికి సిద్ధపడుతున్న సమయంలో మాంత్రికురాలు మాలతిని క్రిందపడజేసి ఆమె మెడకు ఒక పెద్దరాయికట్టి ఆ నదిలో మాలతిని త్రోసేసింది పాపం మాలతి ఆనదిలో మునిగిపోయింది వెంటనే మాంత్రికురాలు మాలతిగామారి ఆమె దుస్తులను ధరించి తానేమాలతిగా నటిస్తూ వర్తకుని యింటికి వెళ్ళింది ఆ యింట్లో ఎవరూ యీ మెను అనుమానించలేదు మర్నాడు పట్నానికివెళ్ళిన భర్తకూడా వచ్చాడు ఆ తడు కూడా మాయవేషంలోనున్న మాంత్రికురాలిని తన భార్య అని అనుకుంటున్నాడే కాని మోసాన్ని గ్రహించలేకపోయాడు కాని ఇట్లాతిరుగుతున్న మేకపిల్లజరిగిన విషయంతా తెలుసుకొని చాలా విచారిస్తూ బెంగతో తిండితినడం మానేసి ప్రతిరోజూ తన అక్క మునిగిపోయిన నదివద్దకు పోయి ఎక్కువ విచారంతో అక్కను పిలుస్తూ నదిలోనుండి యీడుకొని వచ్చి తన వద్దకు రమ్మనమని, తాను అక్కనివదలి ఒక్క నిముసము కూడా వుండలేక పోతున్నానని చెప్పి తన అక్కను నదినుట్టుమీద నించుని పిలిచేది ఈ విషయాన్ని మాంత్రికురాలు తెలుసుకొని తన రహస్యం యీ మేకపిల్ల మూలంగా తెలిసిపోతుందని భయపడి వెంటనే ఒక ఉపాయం పన్ని తన భర్తవద్దకు వెళ్ళి మేకమీద ఉన్నవీ లేనివీ చాడీలుచెప్పి మేకపిల్లను చంపివేయాలని చెప్పింది ఎక్కువ అలవాటయిన మేకపిల్లను చంపటానికి మనస్సురాక మోసపు మాంత్రికురాలి మాటలో త్రోసివుచ్చలేక యిష్టం లేకనే తన అంగీకారాన్ని తెలుపుతూ వర్తకుడు

వెంటనే మాయలమారి మాంత్రికురాలు సేవకులను పిలిచి మంటలు వెలిగించి రెండు కర్రలకు పడేసుకొట్టి నిర్దయపని ఆజ్ఞాపించింది మేక పిల్లగా మారిపోయిన రామూ తనకి కలగబోయే ఆపత్తుని తెలుసుకొని వర్తకుని వద్దకు వెళ్ళి తనని చంపే ముందు తా నొకసారి నదివద్దకు పోయి స్నానం చేసి గ్రుక్కెడు నీళ్ళు త్రాగి వస్తానని అడిగింది దాని కా వర్తకుడు అంగీకరించి మేకను నదివద్దకు పోయి రమ్మన్నాడు

మేక పడిపడిగా పరుగెత్తుకొని నదివద్ద మాలతి పడిపోయినచోటుకు వచ్చి ఎక్కువ విచారంతో తనకి జరగబోయే ఆపత్తుని గురించి చెప్పి తన అక్కను వెంటనే పైకి వచ్చి తనని రక్షించమని "అక్కా! అక్కా!" అంటూ అనేక సార్లు పిలిచింది

ఈ మాటలు నీటిలో పడివున్న మాలతికి వినిపించాయి వెంటనే నీటిలోపలనుండి పైకిరాలేక తన మెడకి ఒక పెద్దరాయి కట్టబడివుందని తాను యీదిరాబోటానికి ఎంత ప్రయత్నించినా ఆ బరువుచేత కదలలేకపోతున్నానని, తనకాళ్ళని నాచు బంధించి వుందని తన గుండెమీద యిసుకంతపడి తాను పైకి లేవకుండా నొక్కిపెడుతోందని, తన తమ్ముణ్ణి చూడాలని తాను చాలా బెంగపెట్టుకుందని ఎక్కువ విచారంతో సమాధానం చెప్పింది

ఒకసారి నదివద్దకుపోయి కొంచెం నీళ్ళుత్రాగి వస్తానని చెప్పి వెళ్ళిన మేక యింకా రాకపోవటం మాంత్రికురాలికి అనుమానం కలిగి మేకపిల్లను వెంటనే వెడికితీసుకురమ్మనమని కొంతమంది సేవకులనుపంపింది వారిలో ఒక సేవకుడు సరిగా మేకవున్న చోటుకి వచ్చాడు అక్కడ మేక తన అక్కను వుద్దేశించి చెప్పినమాటలు, తిరిగి నీటిలోపలనుండి మాలతి చెప్పిన మాటలువిని చాలా ఆశ్చర్యపడి పరుగుపరుగున వర్తకుని యింటికి వచ్చి వర్తకునితో మేక అన్నమాటలు నీటిలో నుండి మాలతి చెప్పిన మాటలు చెప్పాడు. ఈ విషయాన్ని వినీవినటంతోటే వర్తకుడు నిశ్చాంతపడి తన మాలతికి సరిగా వింధిన సంఘటనకి తన్ను తానే నిందించుకుంటూ వెంటనే గ్రామంలోవున్న జనాన్ని వెంటబెట్టుకొని ఆ నది వద్దకు వెళ్లాడు అక్కడ ఒకచోట మేకపిల్ల కళ్లింపటం నీళ్లు కాదనుకు తన అక్క వస్తుందని ఎదురుచూస్తూ వుండటం చూశారు వచ్చిన జనం ఒక పెద్దబలమైన నీటిలోపలికి నీటిలో పడివున్న మాలతిని పైకి తీశారు వచ్చినజనం అంతాఆశ్చర్యపోయారు మాలతి మెడకు కట్టివున్న రాయిని విప్పి నీళ్ళలో స్నానం జేయించి మంచిబట్టలు కట్టారు

అక్క మాలతిని చూసి చూడటంతోటే మేకపిల్ల ఎక్కువసంతోషంతో ఫెంగుఫెంగుని గెంతులు వేస్తూండగా మేకపిల్ల తలపని తలంపుగా రామూగా మారిపోయింది ఈ సంఘటనని చూసిన జనం చాలా సంతోషించారు

అక్క మాలతి తన తమ్ముడు రామూతిరిగి రావడం చూసి రామూని కౌగలించుకొని, మహానందంతో ఉప్పొంగిపోయింది ఈ సమయంలో క్రూరురాలయిన ఆ మోసపు మాంత్రికురాలు పారిపోదామని ప్రయత్నించింది - కాని దాని ఆట సాగలేదు — ఆ మాంత్రికురాలిని పట్టుకున్నారు

జనం ఒక పెద్ద గుర్రాన్ని తీసుకొని వచ్చి దాని తోకకు ఆ మెను కట్టి గుర్రాన్ని ఎక్కువ వేగంగా పరుగెత్తించారు వర్తకుడూ, మాలతి, రామూలు యింటికివెళ్ళి చాలాకాలం సుఖంగా నివశించారు!!!

కూలికోసం-కూటికోసం

—డి. వి. ప్రసాద్

అమరజీవి

(46 పేజీ తరువాయి)

"నేను ముందు పసారాలో నుంచున్నాను ప్లాను ప్రకారం ద్వారం ముందు మెట్లమీద నా స్థానాన్ని ఆక్రమించాను"

"ఒక నిమిషమైన తరువాత 'డం, డం' అనే శబ్దాలు విన్నాను ఆశబ్దాలు తన సోదరుడు అరవిందఘోష్ స్థాపించిన అరవిందాశ్రమంలో కొన్ని సంవత్సరాలు విశ్రాంతితీసుకున్నాడు ఇటీవల వరకు 'వసుమతి' అనే పత్రికకు సంపాదకత్వాన్ని వహించారు బరేంద్రకుమార్ విప్లవాత్మక చర్యలు కొంతమంది కిష్టపడి నచ్చకపోచ్చు అప్పటి దేశకాల పరిస్థితులు సమరించి ప్రభుత్వంకుంటే పాడలెత్తే రోజుల్లో బరేంద్రకుమార్ చర్యలు సబబనే చెప్పాలి బరేంద్రకుమార్ లాంటి విప్లవవీరులు పెట్టిన భిక్షే నేడు మన మనుభవించుతున్నా స్వాతంత్ర్యము

విభిన్న దృక్పథాలు

(36 పేజీ తరువాయి)

త్రంగా తోచింది ఏమంత పెద్ద కుటుంబమని యీ సెలవీతం చాలక అప్పు తెచ్చుకుంటున్నానని చెప్పాడు అవును తెచ్చుకోకుండా వుంటేకుటుకు ఆ మాత్రం పరిచయం, పరపతి లేకుండా వుంటాడా? అందులో కాస్తో కూస్తో ఆదాయం కలవాడు" అని ఆలోచిస్తున్న గోపాలానికి అంతరాయం కల్గిస్తూ "పూర్ణచంద్రరావుగారు మిమ్మల్ని రమ్మంటున్నారండి అని చెప్పాడు రంగయ్య

కుర్చీలోంచి లేచి పూర్ణచంద్రరావు గదిలోకి వెళ్ళి "విలిచారట! ఎందుకో!" అని అడిగాడు

"ఏమీలేదు మీవల్ల పీచిన్న సహాయం కావాలి! చెప్పినందుకు ఎమీ అనుకోకండి" అని అన్నాడు అసలు విషయం చెప్పకుండా

"ఫర్వాలేదు చెప్పండి!"

"అదీ ఏమంత పెద్దవిషయం కాదు. ఏలాగు మీరా పేషీలోనుంచే వస్తారు కాబట్టి చెప్తుకున్నాను అరవై రూపాయలు ఇస్తాను బాంకిలో వున్న సాయిస్ బి అక్కౌంట్‌లో వెయ్యాలి. ఇంట్లో వుంటే ఏదో ఒక అనవసరం ఖర్చు కనుపిస్తుంది. లేకపోతే అడ్డమైన వాళ్ళు వచ్చి అప్పుపెట్టుకుని అడుగుతారు. లేదంటే 'మీకేకుండి లక్ష్మీ పుత్రులు' అంటూ బాస్థితిని చూసి ఏడుస్తారు పోనీగదాయని యిస్తే వారి చుట్టూ తిరగలేక బాధపడాలి. పైగా అడిగినందుకు నిర్గుణం కూడాను ఎవడో పెట్టిపుట్టాం, ఈనాడు అనుభవిస్తున్నాం అంతమాత్రానికే నాస్థితి గతులు చూసి ఉసూరుమంటే వారి నేమనా లండి" అని అన్నాడు పూర్ణచంద్రరావు

పూర్ణచంద్రరావుతో పరిచయం వుండిగాని మరులకు సహాయపడటంలో యిటువంటి మనః ప్రవృత్తి కల్గియుంటాడని అప్పటివరకు తెలియకపోవడంతో ఆశ్చర్యపోయాడు గోపాలం ఇటువంటివారికి డబ్బుతప్ప మరో ప్రపంచం కనుపించదు ఎదుటవారి బాధలను అర్థం చేసుకోపోగా అదంతా అనుభవించాలని ఆ బ్రహ్మ మూడుపంక్తులా వ్రాస్తే, సుఖపడాలనుకున్నా ఎక్కడ నుండి వస్తుందనే రకం మనిషు నున్నాడు ఇక అతని ముందు నిజాని మాట్లాడబుద్ధి పుట్టకపోగా, ఒక విధమైన ఏహ్యభావం కల్గింది

"ఏదోలెండి! మీకన్నట్లు ఏనాడో పెట్టిపుట్టారు కాబట్టి ఇప్పు డనుభవిస్తున్నారు ఆ సంగతి వాళ్ళకు తెలిసి నప్పటికిని, వారి బాధల్లో దాన్ని గమనించ లేక పోతున్నారు సవ్యంగా లేమితో బాధపడుతున్నవాడు తన కన్నా వున్నస్థితిలో వున్న వ్యక్తితో పోల్చుకొని ఆస్థానాన్ని, ఆ సిరిసంపదలకు తాను పొందలేక పోయానే యని బాధపడ్డాడు అని మానవస్వభావం అలాంటిది అనుకుని తనకన్నా మహోన్నత స్థితిలోయున్న వ్యక్తితో పోల్చుకొని ఆస్థానాన్ని పొందటానికి కాపట్యం పడతాడు గాని తనకన్నా హీనస్థితిలో వున్నవారికి సహాయపడుతూ, సానుభూతి కనపరుద్దామన్నది కష్టం అందుకనే తలనొప్పి తనదాకా వస్తేగాని తెలియదన్నారు మన పెద్దలు" అని అంటూ తను చెప్పిన దాంట్లో భావాన్ని అర్థం చేసుకున్నాడో లేదోనని ఒకసారి పరిశీలనగా పూర్ణచంద్రరావు ముఖంలోకి చూస్తూ నిరుత్సాహపడుతూ తిరిగాడు గోపాలం

గ్రంథసమీక్ష

భగవద్గీత

కవిరాజు త్రిపురనేని రామస్వామి వెల, రూ 3-0-0

నవోదయ పబ్లిషర్స్ - విజయవాడ-2

తెలుగు ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో రెండు దశాబ్దాలపాటు తీవ్రమైన భావ సంచలనం కలిగించిన వారు కీ॥శే॥ త్రిపురనేని రామస్వామి గారు వారుగతించికూడా దాదాపు రెండు దశాబ్దాలు కావస్తున్నప్పటి శ్రీరామస్వామిగారి సిద్ధాంతాలలోని చెడ్డలను, నిరావేశంగా పరిశీలించి, మంచిని మంచినిజీర్ణించుకుని, తదన్యాన్ని విసర్జించగలయువతరం నేడుఆవిర్భవిసున్నది ఇట్టి తరుణంలో వారి రచనలలో దాదాపు చిరరిది, వారి ఆలోచనా ధోరణి పరిపక్వతను ఒక విధంగా నిరూపించేది ఐన భగవద్గీతను ప్రచురించిన నవోదయవారి కృషి శ్లాఘనీయం

కల్లాటి యుద్ధాన్ని ఆలంబనంగా చేసుకుని రామస్వామిగారు ఆంధ్ర ప్రజలకు తరుసిద్ధాంతాన్ని బోధ జేశారు ఈగ్రంథంలో బ్రహ్మ సాయుడు కృష్ణుడు, బాలచంద్రుడు అర్జునుడు కారుపూడి రణరంగం కురుక్షేత్రం కులభేదాలకు రూపుమాప సమకట్టిన చారిత్రక మహనీయులలో బ్రహ్మనాయుడొకడు 'చాపకూడు' ద్వారా అన్ని కులాలవారిని ఏకం చేసిన బ్రహ్మన్న చర్య, పల్నాటి యుద్ధజ్వాలలు రగుల్కొటానికి ఒక సమిధ రాజ్యాలుభులైన నలగామరాజు, కుటిదేవరాజుల స్పర్థకు, శైవ వైష్ణవ ద్వేషాలు కవిగారి వివరాయి

ఈ చారిత్రక సత్యాన్ని, పౌరాణిక సత్యాన్ని ఆధారంగా చేసుకుని రామస్వామిగారు బ్రహ్మన్న చేత ఇలా అనిపిస్తారు

"ఈ సమరంబు రాకముందే బహు
ణంగులజేసి చూసితిన్
దోసిలిపట్టి పట్టుదలతో తలపెట్టితి
చాపకూటినిన్

♦ ♦ ♦

చేసిన యత్నములో ఫలము జెందవు
సంఘము క్రుళ్ళియుండుటన్
కనుక,
'ఈ ప్రళయము తెచ్చిపెట్టితిని, ప్రాణ
మనోష్ట విమాత్మ సృష్టికిన్"

పల్నాటి యుద్ధాన్ని నాశనం చేయడుకు బ్రహ్మనాయుడు ఉద్దేశ పూర్వకంగా యుద్ధం తెచ్చిపెట్టిడన్ని కల్పన - చారిత్రకంగా వాస్తవం కాకపోయినా పల్నాటివన్నను ఎలాగైనా మరో రూపు మాపాలని రామస్వామిగారికి గల దీక్షను, ఆత్రతను వ్యక్తం చేస్తుంది

సమాజాభ్యుదయానికి కులభేదాలు ఎంతటి తీవ్రమైన అడ్డంకులుగా ఉన్నాయో గుర్తించిన ప్రతి అభ్యుదయవాది, రామస్వామిగారి ఆక్రోశాన్ని, ఆవేశాన్ని, సానుభూతితో గ్రహించగలడు

లక్ష్యసిద్ధికి దీక్ష, ఆవేశము, ఎంత అవసరమో ఆలోచన, అందులోనూ నిరావేశమైన ఆలోచనకూడ అవసరం వర్ణ వ్యవస్థ పుట్టుక, అభివృద్ధిని గురించిన శ్రీ రామస్వామిగారి భావాలు శాస్త్రీయములూ కావు, వాస్తవ మూ కావు

రంగుదేహంబలన వర్ణవ్యవస్థ ఏర్పడ్డదని, ఆర్యులు ద్రావిడులపై సాగించిన దాడి, దౌర్జన్యాలవలనే వర్ణవ్యవస్థ కొనసాగుతూ వచ్చిందనీ, నాటి ద్రావిడులు నేటి శూద్రులు కాగా, నాటి ఆర్యులు నేటి బ్రాహ్మణులనీ రామస్వామిగారి సిద్ధాంతం

ఈ సిద్ధాంతంలో ఏమాత్రం సత్యమున్నా, ఆ శాస్త్రా, రామాయణ, భారత గాథల కాలంనాటికి మునిగిండి. ఆపిమ్మట బౌద్ధ, జైన, చార్వాకమతాల ప్రభావం, ఉత్పత్తికర్తల అభివృద్ధి, అశోకుని రాజ్యపాలనా వ్యవస్థ - ఇవన్నీ కలిసి-వర్ణవ్యవస్థ స్వరూపాన్ని మార్చాయి వర్ణదం అడుగువపడి, వృత్తిశేషం ప్రారంభించింది వృత్తులలో కూడా తిరిగి ధనిక, దరిద్ర భేదాలు తలెత్తాయి నేటికీ హెచ్చు, తగ్గులున్నాయి, కులభేదాలున్నాయి ధనిక దరిద్ర వ్యత్యాసాలున్నాయి అయితే ఈ వ్యత్యాసాలను, ఆర్య, ద్రావిడ సంఘర్షణాచాటున ద్వారా తొలగించవూనుకోవటం అసమంజసం పైపెచ్చు ప్రమాదకరం

రామస్వామిగారి చారిత్రక దృష్టిలోని పైబలహీనతలను ఈ గ్రంథం స్పష్టంగా ప్రదర్శిస్తుంది

కాని కురో విశేషం ఉంది

రామస్వామిగారు గొప్ప జిజ్ఞాసువు వర్ణవ్యవస్థ మూఢవిశ్వాసాలు-ఈ రెంటి పైన వారు కత్తికట్టి 20 ఏండ్లు తరులేకుండా నుండి అనేక గ్రంథాలు వెలువరించారు వర్ణవ్యవస్థపై ఏకగింపు, చారిత్రకదృష్టిలోపం ఫలితంగా, ఆర్యద్రావిడ వాదంలోకి వారిని నడిపించింది మూఢవిశ్వాసాలపై వారిని రచన క్రమంగా పరిణతిచెందిభావవాదంనుండి శూన్యవాదంవైపు పురోగమింపజేసింది ఈపరిణామం ఈ గ్రంథంలోస్పష్టంగా చూడవచ్చు సూతిపురాణం ప్రథమాశ్వాసంలో,

'నిత్యసత్య పరతత్త్వ మహత్త్వము' నాశ్రయించిన రామస్వామిగారు భగవద్గీతలో ఇలా అంటారు

"ఆత్మయా వస్తువుల్దో అసలు లేనే లేదో, నాకునమ్మిక గల్గలేదు కాని మెయిలులో నీరునమ్మి ఏమూర్ఖుడైన చెరువు కట్టుం తెగగొట్టి చెరువగలడె"

గ్రంథ ప్రారంభంలోని పద్యంలో ఇలా అంటున్నారు

'శంకరుని వంటి వేదాంత శాస్త్రవేత్త'
యనియేగా 'అహం బ్రహ్మాస్మి'
యనుచుగాన
నాకునేనె నమస్సులానాచ్చికొందు,
నాది మధ్యాంత శూన్యుడనైతినంచు

రామస్వామిగారుగొప్పకవి, పదునైన వాక్యాన్ని రచించటంలో సిద్ధహస్తులు పైపద్యంలో అద్వైత వేదాంతంపై రామస్వామిగారి వ్యంగం స్పష్టంగా గోచరిస్తుంది

తుల వ్యవస్థపట్ట-రామస్వామిగారికి నిరసన ఆడుగడుగునా ఈ గ్రంథంలో ద్యోతకమౌతుంది అదే ఈ గ్రంథానికి జీవశక్తి

'తొలిదొలుత భూతసృష్టిని సలుపు వేళ, కులములుంగాని, హీనుచ్చలా చ్చలనుగాని నేను కల్పింపలేదు నేడు చూడు,తారతమ్య మేరిమిగా కాదు, కానెనో' 'తొలుతలేవు నేడు కల వెచ్చులాచ్చులు హేతువేమొ సుంత ఎరుకరాదు'

బలరామమూర్తి

హరిదాస్ ముద్రా ఆయన దగ్గర బంధువులు, కార్యదర్శి కలకత్తాలో చీఫ్ ప్రెసిడెన్సీ మెజిస్ట్రేట్ ఎదుట ఎనిమిదవ తేదీన హాజరయ్యారు

వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియపర్చునదేమనగా సంధ్యాల కీర్తిశేషులైన శ్రీ యీపూరి శేషయ్య శెట్టిగారి ట్రస్టు తాలూకు స్థిరాస్తులు - అనగా అంగడి, యిల్లు, పరికరాలు, మామిడితోట పబ్లిక్ వేలములో శ్రీ యీపూరి శేషయ్య శెట్టిగారు కాలముము చేయుచుండిన 88 A/22 యింటివద్ద 25-5-59, 27-5-59 తేదీలలో వుదయం 9 గంటలు మొదలు 12 గంటల వరకు, మరల మధ్యాహ్నం 3 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు వేలం పాట జరుపబడును 27-5-59 తేదీన ఆఖరు సవాలు జేయబడును యాత్తు ఎరవులు, మరతులు ట్రస్టు ఆఫీసులో విచారించుకొనవలెను

ఇట్లు,
అక్కమూరు నాగభూషణంశెట్టి,
కసుపుల సుబ్బారాయుడుశెట్టి,
(మేనేజింగ్ ట్రస్టీలు)
సంధ్యాల 30-4-59

స్వ॥ శ్రీ వారి 'శేషుక్క పగటి చుక్క' చిత్రంలో రామారావు, జానకి

గేయకథ

ఎత్తుకు పై ఎత్తు

శ్రీ పాలపిరెడ్డి చినసన్యాసిరావు

చక్కని ఓ గ్రామంలోన
ఉన్నాడొక్క కసాయివాడు
పేరుమోసిన ప్లీడరు ఒకడు
నసిరిచు చుండె ఆ గ్రామంలోనె
"అయ్యా ప్లీడరుగారండి
చిన్న సందియం ఒకటుంది
సలహా చెప్పకరన్న కోర్కెతో
తమరి దర్శనం చేయగ వచ్చితి
నా కొట్టుమీదకో కుక్కొచ్చింది
తిన్నది మాంసం రూపాయ్ వరకూ
దాంకి శిక్ష ఏమిటియని
సందియ మొచ్చి అడగొచ్చాను"
జవాబిచ్చెను ప్లీడరుగారు
కసాయివానికి న్యాయ ప్రకారం
"రూపాయ్ మాంసం తిన్నది గనుక
తక్షణమే నువు వసూలుచెయ్
మాంసం ఖరీదు కాని కామందువద్ద
ఊరికి ఉమ్మడి దా కుక్కయితే
డబ్బులు దండుగ నీదేనయ్యా!"
"అయితే తయ కుక్కే నండయ్యా
ధూపాయి యిప్పించ గోర్తానండీ"
కసాయి మాటను ప్లీడరుగారు
జవాబిచ్చిరి అతి నొప్పుగనే
"సరే నయ్యా అలాగె ఇచ్చెద
సలహా యిచ్చినందుకుగాను
పుచ్చుకుంటాను 'ఎమరూకలు' నేను
నీ-'రూపాయి'ని నీవు తీసుకొని
మిగిలిన 'నాలుగు' నాకిచ్చెయ్యి"
కాఅచిన నోరును మూయేలేదు
తెల్లముఖమునే వేళాడు
ఇంటికి తిరిగి వెళ్ళిపోయాడు
కసాయివాడు వేగంగానే
వెనక్కి అయినా చూడకుండగ
"శక్తికి మించిన కార్యమునేయినా
యుక్తితోడనే సాధించాలి!"

పిట్టకథలు

మంత్రియుక్తి

శ్రీ పిల్లా శ్రీనివాస్

అమరపురి అనే చిన్న రాజ్యాన్ని ధర్మసింహుడనే రాజు పరిపాలిస్తూ ఉన్నాడు. ధర్మసింహుని మంత్రి సుబుద్ధి సుబుద్ధి చాలా తెలివిగలవాడు అందువల్లనే రాజ్యంలో దొంగతనాలు, తగవులు ఉండేవికావు

ఒకనాడు రాజు సభలో ఉండగా మహాపల్లు అనే వర్తకుడువచ్చి "రాజా! నేను అనేకరాజ్యాలలోని వస్తాదులను ఓడించి, బహుమానాలను, బిరుదులను సంపాదించాను మీ రాజ్యంలోవారిని కూడా ఓడించడానికి వచ్చాను" అన్నాడు అది చాలా చిన్న రాజ్యం అవడంవల్ల వస్తాదులెవరూఅక్కడలేకపోయారు అని చెబితే బాగుండదు అందువల్ల ధర్మసింహుడు ఆలోచిస్తూ ఉంటే, సుబుద్ధి లేచి, "మహారాజా! మన ఆస్థానంలో ఉన్న, చండ ప్రచండ దోర్దండ గుండూ పల్లుగారు ఇప్పుడు ఊళ్ళలేకపోతే! ఇంక రెండురోజులు పోతే వారిలాగు వచ్చి ఓడిస్తారు అంతవరకు వీరికి ఒక బస ఏర్పాటు చేస్తాను" అన్నాడు ధర్మసింహుడు సుబుద్ధి ఏదో ఉపాయం ఆలోచించాడని గుర్తించి "బేషాను! వెంటనే ఏర్పాటు చెయ్యి" అని ఆరోజు సభ చాలించారు

మంత్రి రాజుకు చెప్పినట్టే మహాపల్లుకు ఒకబస ఏర్పాటు చేశాడు తర్వాత భటులని పిలిచి "ఒక గుండూపల్లుని గురించి మహాపల్లు ఏమైనా అడిగితే చాలా గొప్పగా చెప్పండి" అని చెప్పాడు. గుండూ పల్లుపేరు విన్నదగ్గర నుంచి మహాపల్లుకి కొంచెం భయంపుట్టింది అందుకే ప్రతిభటుణ్ణి అడిగేవాడు అందరూ "అయ్యా అడికి పల్లులందరికీ గురువు అయున్ని జయించేవారే లేరు" అని చెప్పసాగారు. మహాపల్లు బసకి ఎదురుగా ఒక పెద్దభవనం నిర్మిస్తున్నాడు సుబుద్ధి దానికి ఒకపెద్ద సింహద్వారం ఏర్పాటు చేసారు "ఇంత భవనం ఎందుకూ? ఇంత సింహద్వారం ఎందుకూ? అని భటులను అడిగాడు మహాపల్లు "ఈ భవనం మాగుండూ పల్లుగారికి ఆయనలోపలికి వెళ్ళడానికే ఇంత పెద్ద సింహద్వారం" అని చెప్పారు భటులు ఇంకా వస్తాదులు తినే ఫలహారాలు అనేక రకాలు బండ్లలో భవనంలోకి వెళ్ళసాగాయి మర్నాడు పొద్దున్నే ఏడు గుర్రాల పెద్దరథం భవనంలోకి బయలుదేరింది అందరూ "చండ ప్రచండ దోర్దండ గుండూ పల్లుగారికి జై!" అని అరవసాగారు గుండూపల్లుగారు వచ్చారని చెప్పడానికే మహాపల్లు బసకివెళ్ళి చూస్తే ఏముంది ఖాళీ! మహాపల్లు ఎవ్వరికీ చెప్పకుండా పరారయిపోయాడు.

మంత్రి యుక్తికలక రాజ్యకారకం నిలబడింది మర్నాడు సభలో ధర్మసింహుడు సుబుద్ధిని మెచ్చుకొని అనేక బహుమానాలిచ్చారు.